ప్రజాశక్తి
సోమవారం 12 మే 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



వీర జవాన్‌కు వేమిరెడ్డి దంపతులు నివాళి

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి :మాతృభూమి కోసం ప్రాణాలు అర్పించిన మురళి నాయక్ త్యాగాన్ని దేశమంతా గుర్తు పెట్టుకుంటుందని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎంఎల్‌ఎ శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. ఆదివారం నెల్లూరు నగరంలోని విపిఆర్ నివాసంలో వీర జవాన్ మురళీ నాయక్ చిత్రపటానికి వారు పూలమాల వేసి నివాళి అర్పించారు. జమ్ము కశ్మీర్ సరిహద్దుల్లో శత్రు మూకలతో పోరాడి వీర మరణం పొందిన మురళీ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని వారు కొద్దిసేపు మౌనం పాటించారు. జోహార్ మురళీ నాయక్, అమర్‌రహే మురళీ నాయక్ అంటూ నినాదాలు చేశారు. ఆయన కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. టిడిపి నాయకులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, దువ్వూరు కల్యాణ్‌రెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి, బెజవాడ వంశీరెడ్డి, ముంగర గోపాల్, యాకసిరి వెంటకరమణమ్మ, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

వీర జవాన్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఎంపి వేమిరెడ్డి దంపతులు

'సోమశిల' పనులకు సిఎం గ్రీన్ సిగ్నల్..!

ఆప్రాన్, రోప్, గేట్లకు నిధులు - పనులు పూర్తి చేయాలని ఆదేశం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సోమశిల పునర్నిర్మాణం కోసం సిఎం చంద్రబాబునాయుడు ముందుకొచ్చినట్లు తెలిసింది. తాగునీరు, తాగునీటికి కీలకమైన ప్రాజెక్టు. ముఖ్యమంత్రిగా ఎన్‌టి రామారావు ప్రారంభించిన ఈ ప్రాజెక్టు ప్రస్తుతం దెబ్బతిన్నది. గత ప్రభుత్వంలో ఐదేళ్లు కనీసం ప్రాజెక్టు గేట్లు, రోప్స్ మరమ్మ తులకు నోచుకోలేదు. ప్రాజెక్టుకు ఎంతో కీలకమైన ఆప్రాన్ ఎక్కడేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఉంది. ఎనిమిది నెలల కిందట ముఖ్యమంత్రి, ఇరిగేషన్ శాఖ మంత్రి స్వయంగా వచ్చి హామీ ఇచ్చినా ఆపని ముందుకు సాగ లేదు.. ఈ విషయమై "ప్రజాశక్తి" పలుమార్లు కథనాలు ప్రచురించిన విషయం తెలిసిందే. సోమశిల ప్రాజెక్టుకు కేంద్రమైన ఆప్రాన్ నిర్మాణం, ఇతరుల కోసం రూ.100 కోట్లు నిధులు ఇస్తామని, రెండు నెలల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.. ఎనిమిది నెలలు గడిచి పోతున్నా కేవలం రూ.5.76 కోట్లు నిధులు మాత్రమే ఖర్చు చేశారు.. ఈ విషయాన్ని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సిఎం దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల జరిగిన కేబినెట్‌లో సోమశిల ప్రాజెక్టుకు సంబంధించి సిఎం కీలకమైన నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఆప్రాన్ ర్మాణంతోపాటు, రోప్స్, గేట్లును మర్చాలని అందుకు అవసరమైన నిధులు ఇస్తామని చెప్పినట్లు మంత్రి ఆనం తెలిపారు. దీంతో సోమశిల పనులు వేగవంతం కానున్నాయి. ప్రస్తుతం రెండో పంటకు నీరు విడుదల చేస్తున్నందున దశలవారీ పనులు జరుగుతాయని తెలుస్తోంది.

నెల్లూరు జిల్లాకు సోమశిల, కండలేరు ప్రాజెక్టులు వరం. జిల్లా రైతులు సాగునీటి, ప్రజల తాగునీటి సమస్యలు తీరుతున్నాయి. ప్రస్తు తం సోమశిల 78 టిఎంసిల కండలేరులో 68 టిఎం సిలు సామర్థ్యంతో ఉంది.. ప్రతే డాది సెప్టెంబర్, అక్టోబర్‌లలో భారీ వర్షాలు, వరదలొస్తాయి. సోమశిలకు 12 గేట్లు ఉన్నాయి. భారీగా వర్షాలు వచ్చినప్పుడు అన్ని గేట్లు తీసి పెన్నాకు నీరు విడుదల చేస్తున్నారు.. 2022లో ఏకంగా ఐదు లక్షల క్యూసెక్కులు నీరు సోమశిల నుండి కిందకు విడుదల చేశారు. ఈ సమయంలో ప్రాజెక్టుకు ముందుభాగంలో ఆప్రాన్ పూర్తిగా దెబ్బతింది. పెన్నా పరివాహక ప్రాంతాల్లో వరద నీరు వచ్చి భారీగా నష్టపోయారు. అటు తర్వాత అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆప్రాన్ నిర్మాణానికి రూ. 98 కోట్లతో టెండర్లు పిలిచారు. కాంట్రాక్టర్లు సుమారు రూ.22 కోట్లు విలువైన పనులు చేశారు. ప్రాజెక్టు ముందు బాగాన సిమెంట్, కమ్మితో కొంత పనులు చేశారు. బిల్లులు సకాలంలో చెల్లించకపోవడంతో కాంట్రాక్టరు పనులు సగంలోనే నిలిపేసి వెళ్లిపోయారు. ప్రాజెక్టు బలంగా ఉండాలంటే కీలకమైనది ఆప్రాన్. డ్యామ్ ముందుభాగాన బలంగా నిర్మాణం చేస్తారు. ఇనుము, కాంక్రీట్ తో నిర్మాణం చేస్తారు. గేట్లు ద్వార నీరు కిందకు వదిలినప్పుడు ఇసుక, మట్టి కొట్టుకుపోకుండా ఆప్రాన్ నిర్మాణం నిలుపుదల చేస్తుంది. ఇదే ఇప్పుడు ప్రమాదంగా మారింది. దీనిని పూర్తిగా నిర్మాణం చేయకపోతే ప్రాజెక్టు ఉనికికే ప్రమాదం. కూటమి ప్రభుత్వం అధి కారంలోకి రాగానే జిల్లాకు చెందిన నాయకులు సోమశిల ప్రాజెక్టు పరిస్థితిని వివరించడానికి మంత్రులు, ఎంపిలు, ఎంఎల్‌ఎలతో జూలై 13న రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సోమశిల, కండలేరు ప్రాజెక్టులకు సందర్శిం చారు. ఆప్రాన్ నిర్మాణం, తుప్పుపట్టిన గేట్లు, రోప్‌లు చూసి చలించిపోయారు. వైసిపి ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగట్టారు. వెంటనే నిధులు విడుదల చేస్తున్నామని, వెంటనే పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గేట్లు మరమ్మతులకు

సోమశిల ప్రాజెక్టు

రూ. 2.5 కోట్లు, ఆప్రాన్‌కు రూ.80 కోట్లు, కండలేరు ప్రాజెక్టుకు రూ. 16 కోట్లు అవసరం ఉందని చెప్పారు. ఆగస్టు 18న సోమశిల గ్రామంలో ముఖ్యమంత్రిగా మీరు ప్రజావేదిక నిర్వహించారు. అక్టోబర్‌లోపు ఆప్రాన్ పూర్తి చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు.

సిఎం చంద్రబాబు ప్రత్యేక హామీ

సోమశిల ప్రాజెక్టు జిల్లా సాగు, తాగునీటి అవసరాలకు ప్రత్యేక కేంద్రం. ప్రస్తుతం సోమశిల ప్రాజెక్టు గేట్లు, రోప్, ఆప్రాన్ దెబ్బతిన్న విషయం తెలిసిందే. ఆరేళ్ల నుంచి నిర్లక్ష్యానికి గురైతొనే ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గత ఏడాది ఆగస్టు 18న సోమశిల ప్రజావేదికకు హజరైయ్యారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి విజ్ఞప్తి మేరకు ప్రాజెక్టును పరిశీలించారు. యుద్దప్రాత్రిపదిక పనులు చేస్తామని ప్రకటించారు. ఇప్పటి వరకు కేవలం రూ.5.76 కోట్లు పనులు మాత్రమే పూర్తి చేశారు. ఇటీవల బడ్జెట్‌లో ఆప్రాన్ నిదుల ప్రస్తావనే కనిపించలేదు. ఇదే విషయాన్ని "ప్రజాశక్తి" పలుమార్లు ప్రత్యేక కథనం ప్రచురించింది. అధికారుల ద్వార సిఎంకు సమాచారం అందింది. అలాగే మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పలు మార్లు సిఎం దృష్టికి ఈ విషయం తీసుకెళ్లారు. ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలోనూ, సోమశిల ప్రాజెక్టుకు ఉన్న ప్రాధాన్యత క్రమంలో ఇటీవల జరిగిన క్యాబినెట్‌లో ఇరిగేషన్ అధికారులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. నిధుల గురించి ఆచోచించకుండా ఆప్రాన్ పూర్తి చేయాలని, అలాగే పడైన రోప్స్‌ను, గేట్లను వెంటనే మార్చు చేయాలని అందుకు అసవరమైన నిధులు ఇస్తానమని హామీ ఇచ్చినట్లు తెలిసింది. ఈనెల 7 నుంచి రెండో పంటకు సోమశిల నుంచి నీరు విడుదల చేస్తున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని పనులు చేయాలని చూస్తున్నారు. ఇప్పటికే గేట్లు, రోప్ తయారు చేస్తున్నారని, ఎప్పుడైనా అమర్చుతారని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు.

అన్నదాత సుఖీభవ పథకం

విధి విధానాలు ప్రకటించాలి

ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం. హరిబాబు

ప్రజాశక్తి -నెల్లూరు :

అన్నదాత సుఖీభవ పథకం ప్రతి కౌలు రైతుకు రూ. 20 వేలు ఇస్తామని కూటమి ప్రభుత్వం హామీనిచ్చిందని, అయితే ఇప్పటికే గత ఏడాది ఖరీఫ్, రబీ పూర్తయినా ఇంతవరకు ఆ పథకం విధివిధానాలు ప్రకటించకపోవడం శోచనీయమని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం హరి బాబు విమర్శించారు. ఆదివారం ఆయన నెల్లూరులో జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. మే ఒకటో తేదీన వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఆదేశాలిస్తూ కౌలు రైతులకు ఇస్తామని చెబుతూనే సొంత భూమి ఉన్న రైతులను మే 20వ తేదీ లోపు ఎన్యుమరేషన్ చేయాలని క్రింది స్థాయి అధికారులను ఆదేశించారన్నారు. అంటే కౌలు రైతుల కు గుర్తింపు కార్డులు ఇవ్వకుండా, కౌలు రైతులను గుర్తించకుండా అన్నదాత సుఖీభవ కౌలు రైతులకు ఇస్తామని చెప్పే మాట నీటి మీద రాత లాగా ఉంటుందన్నారు. అందుకే అన్నదాత సుఖీభవ కింద రూ. 20 వేలు రైతులకు ఏ విధంగా ఇస్తారో విధివిధానాలు ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. గ్రామసభ ఆమోదంతో కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు.

పంటలకు మద్దతు ధర ఇవ్వాలి

గత ఏడాదితో పోల్చుకుంటే ఈ సంవత్సరం అన్ని పంటలకు ధరలు పడిపోయాయని, గత ఏడాది నెల్లూరు జిల్లాలో పుట్టి ధాన్యం రూ. 19720 ప్రభుత్వం మద్దతు ధర నిర్ణయించుగా మధ్య దళారీలు కూడా కొన్నారన్నారు. అయితే ఈ సంవత్సరం పుట్టి ధాన్యం 16 నుంచి 17,000 మధ్యలో అమ్ముకోవాల్సి వచ్చిందన్నారు. మిర్చి ధాన్యం మినుములు జీడి మామిడి ఇతర అనేక పంటలు ధర లేక రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం స్పందించి తగిన చర్యలు తీసుకోవాల న్నారు. సమావేశంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి తుల్లూరు గోపాల్, రాష్ట్ర కమిటీ సభ్యులు గంట లష్మిపతి సీనియర్ నాయకులు పి చంద్రమౌళి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎం . హరిబాబు

నేడు డిఎస్‌సి అభ్యర్థులకు అవగాహన

ప్రజాశక్తి -నెల్లూరు :నగరంలోని డాక్టర్ శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 10 గంటలకు డాక్టర్ శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో త్వరలో జరిగే డిఎస్‌సికి హాజరయ్యే అభ్యర్థులకు అవగాహన సదస్సు నిర్వహి స్తున్నట్లు నిర్వహణ కమిటీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సదస్సులో పోటీ పరీక్షల నిపుణులు మాజీ ఎమ్మెల్సీ కె. యస్. లక్ష్మణరావు హాజరుకానున్న ట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు హాజరై తమ సందేహాలను నవృత్తి చేసుకోవాలన్నారు. పోటీ పరీక్షల నిపుణులు హాజర వుతారన్నారు. విద్యా మనోవిజ్ఞాన శాస్త్రం స్టడీ మెటీరి యల్ ఉచితంగా అందజేస్తారని వారు తెలిపారు.

క్రీడలతో మానసికోల్లాసం : కమిషనర్

ప్రజాశక్తి -నెల్లూరు : ఆటలతో మానసికోల్లాసంతోపాటు ఐక్యతకు దోహదపడతాయని నగర కమిషనర్ వైఓ నందన్ పేర్కొన్నారు. ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నెల్లూరు నగర కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం నెల్లూరు సిటీ పరిధిలోని స్థానిక ఎస్వీజిఎస్ కాలేజ్ గ్రౌండ్‌లో నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బందికి క్రికెట్ పోటీలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా నగర కమిషనర్ వైఓ నందన్ హాజరై ఆటల పోటీలను ప్రారంభించారు. కమిషనర్ వైఓనందన్ మాట్లాడుతూ క్రీడల వల్ల ప్రతి ఒక్కరిలో దాగివున్న నైపుణ్యం వెలికి తీయవచ్చన్నారు.ఐక్యత, స్నేహభావం పెంపొందేందుకు క్రీడలు దోహ దపడ తాయన్నారు. మున్సిపల్ సిబ్బందికి పోటీలు నిర్వహిస్తున్న ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూని యన్ (సిఐటియు) నగర కమిటీకి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నెల్లూరు నగర గౌరవ అధ్యక్షులు కత్తి శ్రీనివాసులు, నెల్లూరు నగరపాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జానీ బాషా మాట్లాడారు. అనంతరం ఉద్యోగులు కమిషనర్‌ను సత్కరించారు.సిఐటియు నెల్లూరు నగర కార్యదర్శి జి నాగేశ్వరరావు, నగర నాయకులు పి సూర్యనారాయణ, ఆవుల పెంచలయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం.అశోక్ మట్టిపాటి శ్రీనివాసులు, జై కుమార్,మనోజ్, రాంబాబు,ఏడుకొండలు, కామాక్షమ్మ, భాగ్యమ్మ, కొండమ్మ సలోమి సురేంద్ర, మ్యాచ్ ఎంపైర్లుగా సిద్ధార్థ,అజిత్ గౌతం అఖిల్ గణేష్ ఉన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ : శనివారం రాత్రి మోచర్ల గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై ఉలవపాడు మండలం చాగోల్లు గ్రామానికి చెందిన దుగ్గిరాల వెంకటేశ్వర్లు (45) రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. బైక్‌పై వెళు న్న అతన్ని వెగంగా వెళ్తున్న కారు ఢీకొట్టడంతో దుగ్గిరాల వెంకటేశ్వర్లు అక్కడికక్కడే మృతిచెందాడు. గుడ్లూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బౌద్ధ జయంతి వేడుకలు

ప్రజాశక్తి-కందుకూరు : బుద్ధ పౌర్ణమి మాసోత్సవాల సందర్భంగా ఆదివారం కందుకూరు బందావనం కాలనీ లోని పర్రె వెంకట్రావు ఇంట్లో బుద్ధ దీపోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారితో గాండ్ల హరిప్రసాద్. బుద్ధ వందనం, ధమ్మ వందనం, సంఘ వందనం, పంచశీల ప్రతిజ్ఞలు చేయించారు. అనంతరం సందేశమిచ్చారు.. నేటి సంక్షోభ సమాజంలో బౌద్ధం ఆవశ్యగత గురించి వివరించారు. గహ యజమాని పర్రె వెంకట్రావు,సతీమణి సువర్చల,వారి పిల్లలతో బాటు పువ్వాడి శీను, జగదీష్, వీరానారాయణ, మెండ వెంకట్రావు, విజయబాబు, చార్వాక మాధవరావు, దాసరి మల్లికార్జున, దొప్పల మల్లికార్జున ఉన్నారు.

పేదలకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు : .శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారి ఆధ్వర్యంలో ఆదివారం మాత దినోత్సవం సందర్భంగా కందుకూరు పట్టణ వీధుల్లో తిరుగుతూ ఉండే కొంత మంది పేదలకు, యాచకులకు చీరలు, దుస్తులు పంపిణీ చేశారు. ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు మాట్లాడారు. మాత దినోత్సవం సందర్భంగా పేద మహిళలకు వస్త్రాలు ఉచితంగా అందజేయడం ఓ మంచి కార్యక్రమన్నారు. ఆ సొసైటీ అధ్యక్షులు రవ్వా శ్రీనివాసులు, ఈసీ మెంబర్ ఇన్నమూరి శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఆటో బోల్తా - ఐదుగురికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు నుంచి పొన్నలూరు కూలీ పనులకి కూలీలను తీసుకెల్తున్న వాహనం ఆదివారం తిరుగ బడింది. కందుకూరు నుండి పొన్నలూరు వద్ద పొలం పనులకు వెళ్తున్న కూలీలను తీసుకు వెళ్తున్న మహేంద్ర షిప్రో వెహికల్ ముత్తరాసుపాలెం, పొన్నలూరు మధ్య బోల్తా కొట్టింది. దీంతో ఆటోలో ఉన్న 30 మందికి పైగా కూలీలలో ఎక్కువ మందికి గాయా లైన్నట్లు సమాచారం. క్షతగాత్రులను కందుకూరు పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల వెద్యశాలతో పాటు ముప్పా రోశయ్య, హజ్మహుస్సేన్ ప్రయివేటు హాస్పిటల్‌లో చేర్చినట్లు తెలిసింది. ఈ ప్రమాదానికి కారణం పరిమితికి మించి ఎక్కువ మందిని ఎక్కించుకోవడమేనని కూలీలు తెలుపుతున్నారు. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతున్న మహిళ

5.24 లక్షల ఎకరాలకు సాగునీరు

జిల్లా చరిత్రలో తొలిసారి -మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

ఉమ్మడి నెల్లూరు, చిత్తూరు జిల్లాలో (రబీ) రెండో పంటకు 5.24 లక్షల ఎకరాలకు నీరు అందించడం ఒక చరిత్ర అని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం నెల్లూరు సంతపేటలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంత్రి ఆనం ఆత్మకూరు నియోజకవర్గంలోని పేద, మధ్య తరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా రైతాంగానికి గతంలో ఎన్నడూ లేని విధంగా సోమశిల ద్వారా రెండో పంటకు సాగునీరు విడుదల చేయడం చరిత్రలో మొదటిసారని అన్నారు. గతంలో ఏనాడు నాన్ డెల్టా కు నీళ్లు విడుదల చేసిన దాఖలాలు లేవన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన సహకారం, కష్ణా జలాలు, పెన్నా పరీవాహక ప్రాంతంలో సమద్ధి నీరు, సోమశిల, కండలేరులలో మిగులు జలాలు, సక్రమ నీటి నిర్వహణ సామర్థ్యంతో డెల్టాతో పాటు నాన్ డెల్టాకు నీటి విడుదల సాధ్యమైందన్నారు. తన 45 ఏళ్ల రాజకీయ జీవితంలో అత్యధికంగా 1 లక్షా 80 వేల ఎకరాలకు ఇవ్వడమే జరిగిందని, రెండో పంటకు ఐదు లక్షల ఎకరాలకు నీరు ఇవ్వడం ఇదే తొలిసారి అని చెప్పారు. ఇంత పెద్ద ఎత్తున నీరందించడం పేద, మధ్య తరగతి రైతాంగం పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. పెరిగిన పెన్నా ఆయకట్టు ననుసరించి పెన్నా డెల్టా లోని 2 లక్షల ఎకరాలకు 22 టీఎంసీల నీరు, నాన్ డెల్టా లోని 4 కాలువలు ద్వారా లక్షా 64 వేల ఎకరాలకు 16 టి యం సి ల నీటిని అందజేస్తున్నామన్నారు. తెలుగుగంగ ప్రాజెక్టు ద్వారా 16 టీఎంసీలు నీటిని నెల్లూరు ఉమ్మడి జిల్లాలోని వెంకటగిరి, సూళ్లూరు పేట, గూడూరు నియోజకవర్గాలలోని 36 వేల ఎకరాలకు, అలాగే తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తి, సత్యవేడు తదితర నియోజకవర్గాలలోని 1లక్షా 24 వేల ఎకరాలు మొత్తం కలిపి ఐదు లక్షల ఇరవై నాలుగు వేల ఎకరాలకు రెండో పంటకు సాగునీటిని అందిస్తు న్నామన్నారు. గత ప్రభుత్వం ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తిగా నిర్వీర్యం చేసిన దశ నుండి ఇరిగేషన్ ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఇరిగేషన్ కాలువలపై స్వయంగా పర్యటిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ముఖ్యమంత్రి జిల్లా మొదటి పర్యటనలోనే సోమశిల ప్రాజెక్టును సందర్శించి ప్రాజెక్టు రిపేర్లను వెంటనే పూర్తి చేయమని ఆదేశించటమే కాకుండా సోమశిల హైలెవెల్ కెనాల్ కు నిధులు మంజూరు చేశారన్నారు. మంగళగిరి, నెల్లూరు నగర పరిధిలోని భగత్ సింగ్ కాలనీ తదితర ప్రాంతాల్లో వాగు పోరంబోకు, నదీ పరివాహక ప్రాంతాల్లో ఇబ్బంది లేని ఇళ్లను క్రమబద్ధీకరించేందుకు ఇటీవలి మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి ఆమోదించారన్నారు. సోమశిల గేట్లు మార్పిడి, రోప్, గ్రీసింగ్ పనుల టెండర్లు పూర్తి అయ్యాయని త్వరలో చేపడతామన్నారు. వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో అవకాశం లేని పేద మధ్యతరగతి వర్గాలకు చెందిన 22 మందికి రు. 37,25,213 విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు మంత్రి అందజేశారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువనేత లోకేష్, టిడిపి పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో ఈనెల 27 నుండి 29 వరకు మూడురోజులపాటు కడప శివార్లలో మహానాడు నిర్వహిస్తున్నామన్నారు. పార్టీ సభ్యత్వ నమోదులో ఆత్మకూరు నియోజవర్గం రాష్ట్రంలో మూడవ స్థానంలో అలాగే శాశ్వత సభ్యత నమోదులో రెండవ స్థానంలో కొనసాగుతున్నట్లుగా తెలిపారు. ఇదే స్ఫూర్తితో మహానాడు కార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గం నుండి అన్ని స్థాయిల కార్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

సిఎం సహాయ నిధి చెక్కులు అందజేస్తున్న మంత్రి ఆనం

విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

బిఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కందుకూరు

ఆదివారం విడుదలైన తెలంగాణ ఎంసెట్ 2025 ఫలితాలలో కందుకూరు బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ ఐఐటి, మెడికల్ అకాడమీ జూనియర్ కాలేజ్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించి పట్టణంలో ప్రథమ స్థానంలో నిలిచారని విద్యాసంస్థల చైర్మన్ వున్నం భాస్కరరావు తెలిపారు.ఎ విష్ణు ప్రియ (877)ఎస్‌కె జబీర్ సుల్తాన్ (1373) ర్యాంకులు సాధించారు.అత్యధిక సంఖ్యలో విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించారని తెలిపారు. ఇలాంటి అత్యుత్తమ ఫలితాలను సాధించటంలో ఎల్లప్పుడూ ముందుండే బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యార్థినీ,విద్యార్థులను, అధ్యాపక బందాన్ని బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి.నరేంద్ర బాబు లు ప్రత్యేకంగా అభినందించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి - లింగసముద్రం

పాఠశాల అభివద్ధికి పూర్వ విద్యార్థుల సహకారం ఎంతో అవసరమని, పాఠశాలలో చదువుకొని వివిధ హెూదాలలో ఉన్న పూర్వ విద్యార్థులందరూ పాఠశాల అభివద్ధిలో భాగస్వాములు కావాలని విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ముత్తినేని మాల్యాద్రి చెప్పారు. ఆదివారం మండలంలోని పెద్దపవని భలేరావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1993 – 1998 మధ్య 6 నుంచి పదో తరగతి చదివిని పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 27 ఏళ్ల తర్వాత పాఠశాలలో చదువుకున్న జ్ఞాపకాలను నెమరు వేసుకునేందుకు విద్యార్థులు అందరూ పాఠశాలలో కలవడం అభినందనీయమని మాల్యాద్రి అన్నారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తాము చదువుకున్న పాఠశాలకు రావడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని అన్నారు. చదువుకున్న రోజుల్లో చేసిన పనులు మళ్లీ జ్ఞాపకాలుగా నెమరు వేసుకోవడం సంతోషాన్ని కలిగిస్తుంది. అనంతరం తాము చదువుకున్న రోజుల్లో పనిచేసిన గురువులను ఘనంగా సత్కరించారు. విద్యార్థులకు ఉపయోగపడే విధంగా కూలింగ్ వాటర్ మిషన్ ను అందజేశారు. పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు సయ్యద్ సాహుల్,పూర్వ విద్యార్థులు ధనుము మాధవరావు,మధుబాబు, సురేంద్ర, కష్ణ కిషోర్,ఫణి కుమార్,శ్రీరామ్,భారతి ఉన్నారు.

20న సమ్మెను జయప్రదం చేయండి : సిఐటియు

ప్రజాశక్తి-కందుకూరు : సిఐటియు కందుకూరు పట్టణ కమిటీ సమావేశం స్థానిక దాచూరి రామిరెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి సిఐటియు కందుకూరు పట్టణ కమిటీ అధ్యక్షులు దాసరి రామ్మూర్తి అధ్యక్షత వహించారు. సిఐటియు కందుకూరు పట్టణ కార్యదర్శి ఎస్కే సల్మా మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులను నిలబెట్టుకోవడం కోసం దేశవ్యాప్తంగా ఈనెల 20న సార్వత్రిక సమ్మె జరుగుతుందన్నారు. జయప్రదం చేయాలన్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 13న కందుకూరు పట్టణంలో సదస్సు జరుగుతుందన్నారు. కందుకూర్ టౌన్ ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు మద్దులూరి నరసింహ మాట్లాడుతూ ప్రభుత్వం తెచ్చిన చట్టాల వలన రవాణా రంగంలో కార్మికులు అనేక ఇబ్బందులు పడతారని తెలిపారు. సిఐటియు నాయకులు ఎస్‌ఏ గౌస్ ,డి ఎం రాయుడు, టౌన్ ఆటో వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ధన్యాసి మహేష్ బాబు పాల్గొన్నారు.

ఎంఎల్‌ఎ ఇంటూరి ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి - గుడ్లూరు రూరల్ :గుడ్లూరు మండలం, పరకొండపాడు గ్రామ పరిధిలోని వడ్లమూడివారిపాలెం లో శ్రీ అభయ లక్ష్మీనరసింహస్వామి వారి జయంతి వార్షికోత్సవ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఆయనకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ అభివద్ధికి తన వంతు సహకారం ఉంటుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు.

కారు బోల్తా- ఒకరు మృతి

పలుపురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - వలేటివారిపాలెం

కారు వేగంగా వెళ్తూ అదుపుతప్పి బోల్తా పడడంతో ఒకరు మతి చెందిగా పలువురుకు తీవ్ర గాయాలయిన సంఘటన మండలంలోని చుండి నేషనల్ హైవేలో విద్యుత్ సబ్ స్టేషన్ ఎదురుగా శనివారం అర్ధరాత్రి 2 గంటల సమయంలో జరిగింది. ఆ ప్రమాదంలో అనంతపురం జిల్లా పెనుగొండ మండలం గుటూరు గ్రామానికి చెందిన షేక్ నిషార్ (60) అనే వ్యక్తి అక్కడికక్కడే మతి చెందగా కారులో ఉన్న సంపూర్ణతో పాటు పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. వీళ్లు విజయవాడ నుండి అనంతపురం వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. కారులో మొత్తం 11 మంది ప్రయాణీకులు ఉన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే డ్రైవర్ పరారయ్యాడు. సమాచారం తెలుసుకున్న వలేటివారిపాలెం ఏఎస్ఐ బ్రహ్మయ్య తన సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి వెళ్లి మతదేహన్ని పోస్టుమార్టం నిమ్మితం కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చి, గాయాలు అయిన వారిని వలేటవారిపాలెం 108 వాహనంలో కందుకూరు ఏరియా ఆసుపత్రిలో చేర్చి చికిత్స చేయిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు ఎఎస్ ఐ బ్రహ్మయ్య తెలిపారు.


ప్రమాదంలో దెబ్బతిన్న కారు

పాక్ టెర్రరిస్టులు చిక్కినా.. కాకాణి చిక్కడం లేదు..

ఎంఎల్‌ఎ 'సోమిరెడ్డి'

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి : పాక్ టెర్రరిస్టులు ఎక్కడున్నా దొరుకుతున్నారని, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాత్రం చిక్కడం లేదని, ఆయన మోస్ట్ టాలెంటెడ్ అని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఆదివారం మనుబోలు మండలం గురువిందపూడిలో ఆయన పర్యటించారు. మీడియాతో మాట్లాడుతూ కరోనా హౌస్ బహుమతిగా ఇస్తామని ప్రకటించినా ఆయన ఆచూకి ఎవరూ కనిపెట్టలేకపోతున్నారన్నారు. కాకాణి మోస్ట్ టాలెంటెడ్..దోపిడీలు, అక్రమాలు చేసి తప్పించుకోవడంలో నెంబర్ ఒన్‌గా ఉన్నారన్నారు. 2016లో తన కుటుంబానికి విదేశాల్లో వెయ్యి కోట్ల ఆస్తులున్నాయని నకిలీపత్రాలు తయారుచేశారని, అప్పట్లో ఆ కేసులోనూ రెండు నెలలు కనిపించకుండా పోయి సుప్రీంకోర్టుకు వెళ్లి కండీషన్ బెయిల్ తెచ్చుకున్నారన్నారు. ఇప్పుడు కూడా 45 రోజులుగా పరారీలో ఉన్నారని, .ఎక్కడ ఏ కలుగులో నక్కాడో ఎవరూ కనిపెట్టలేకపోతున్నారన్నారు.నేరాలు, ఘోరాలు చేయడమే కాదు...తప్పించుకుని పారిపోవడం కూడా తెలిసిన నేర్పరి అన్నారు. కాకాణి గోవర్ధన్ చేసిన పాపాలపై ఒక పుస్తకం రాసినా సరిపోదన్నారు. ల్యాండ్, మైన్, వైన్, శాండ్ తో పాటు టోల్ గేట్లనూ సైతం వదిలిపెట్టలేదన్నారు. ఎస్సీ, ఎస్టీల భూములను సైతం కాజేసిన మహానుభావుడాయన అన్నారు. వావిలేటిపాడులో దళితులు, సర్వేపల్లిలో గిరిజనుల భూములను చెరపటారన్నారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి పుణ్యాన వైసీపీ ఐదేళ్ల పాలనలో అన్ని శాఖల్లో కలిపి సుమారు 25 మంది అధికారులు, ఉద్యోగులు సస్పెండ్ అయ్యారని గుర్తు చేశారు. టిడిపి నాయకులపై దాడి చేయడం, ఆస్తులను ధ్వంసం చేయడమే గాక తిరిగి వారిపైనే అక్రమ కేసులు బనాయించి జైళ్లకు పంపించిన నియంత కాకాణి అని ఆనాడు అధికారాన్ని అడ్డుపెట్టుకుని చేసిన పాపాలకు ఈ రోజు ఫలితం అనుభవిస్తున్నాడన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ సోమిరెడ్డి

అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ

ప్రజాశక్తి -గుడ్లూరు

గుడ్లూరులోని ప్రభుత్వ మెయిన్ ప్రాథమిక పాఠశాల దగ్గర ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్నిరాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ విజయ్ కుమార్, రాష్ట్ర ఆరోగ్య మండలి చైర్మన్ దగ్గు మాటి శ్రీహరి రావు ఆదివారం ఆవిష్కరించారు విగ్రహ ఆవిష్కరణ దగ్గర ఏర్పాటు చేసిన వేదికపై మంత్రి స్వామి మాట్లాడారు. ప్రపంచ మేధావి అంబేద్కర్ అనగారిన వర్గాల అభివద్ధి కోసంతీవ్ర కృషి చేశారన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో అందరూ ముందుకు సాగాలన్నారు. గుడ్లూరు లో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం పట్ల ఎంఎల్‌ఎ ఇంటూరు నాగేశ్వరావు హర్షణ వ్యక్తం చేశారు.నిర్వాహకులను ఆయన అభినందించారు.

వెంకట్రావుపల్లిలో అన్నదానం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

పట్టణంలోని బ్రాహ్మణ వీధికి చెందిన "శివుని రమణమ్మ" మొదటి వర్ధంతి సందర్భంగా ఆమె కుమారుడు వల్లా రవీంద్ర రెడ్డి (యుఎస్ఎ) వారి సౌజన్యంతో వెంకట్రావుపల్లి గిరిజనకాలనీలోని గిరిజనులకు "ఐక్య ఫౌండేషన్" ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐక్య ఫౌండేషన్ ఛైర్మన్ పయ్యావుల రామకృష్ణ చౌదరి మాట్లాడుతూ శివుని రమణమ్మ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు అన్నదాన నిర్వహించారని "అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని" ఈ కార్యక్రమంలో సుమారు 230 మందికి పైగా భోజనం అందజేశామని, అందుకు సహకరించిన వల్లా రవీంద్ర రెడ్డికి, వారి కుటుంబ సభ్యులకు ఐక్య ఫౌండేషన్ తరఫున హృదయపూర్వక ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో యడ్ల విష్ణువర్ధన్ రెడ్డి, తుమాటి శ్రీధర్ రెడ్డి, కార్తీక్ చౌదరి, అంగన్‌వాడీ కార్యకర్త పెంచలమ్మ, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి-ఉదయగిరి : అంబర్నాని అంటిన బిజ్జంపల్లి 2004-05 పూర్వ విద్యార్థులు 20 వసంతాల వార్షికోత్సవ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని జిల్లా ఉన్నత పాఠశాల బిజ్జంపల్లిలో 2004-2005 విద్యా సంవత్సరం లో 10వ తరగతి అభ్యసించిన పూర్వ విద్యార్థులు 20 వసంతాల వార్షికోత్సవ సమ్మేళన కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు షేక్.నాయబ్ భాషా అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులు షేక్ మస్తాన్ వలి, తోట శ్రీనివాసులు పాల్గొని వారు మాట్లాడుతూ చిన్ననాటి ఉపాధ్యాయులను, క్లాస్‌మేట్స్‌ను గుర్తించుకుని అందరిని ఆహ్వానించి ఉపాధ్యాయులను సన్మానించడం అనేది చాలా గొప్ప విషయమని, ఈ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పాఠశాల అభివృద్ధికి అన్నివిధాల తోడ్పడాలని తెలిపారు. కార్యక్రమంలో 2004-05 ఉపాధ్యాయులు, విద్యార్థులు, మాజీ ప్రధానోపాధ్యాయులు జి.ఓబుల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆదరణకేంద్రంలో మదర్స్‌డే వేడుకలు

ప్రజాశక్తి-బిట్రగుంట : మండలంలోని ముంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలో ఆదివారం ఆదరణ కేంద్రం డైరెక్టర్ కట్టెపల్లి సింహాద్రిరావు భవాని ఆధ్వర్యంలో మదర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సింహాద్రి రావు మాట్లాడుతూ ఆదరణ కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న పెద్దవాళ్లు అందరూ అనాథలు కారని తమ తల్లిదండ్రులతో సమానమని భావించి వారిని సన్మానించడం తమ పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామన్నారు. తల్లి ఎప్పుడూ అనాథ కాదని పిల్లలు వృద్ధాప్యంలో తన బిడ్డలు లాగ చూసుకోవాల్సిన తల్లి రుణం తీర్చుకున్నట్లని పిల్లలందరికీ తల్లి బాధ్యతగా ప్రేమతో ఎలా పెంచుతుందో పిల్లలు పెద్దవారైన తరువాత తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయడం కాదన్నారు. మానవసేవే మాధవసేవ అనే నినాదంతో ఆదరణ కేంద్రాన్ని స్థాపించి పేదలకు అనాథలకు వృద్ధులకు ఆశ్రయం కల్పించి వారికి సేవా అందిస్తున్నామన్నారు. ఆదరణ కేంద్రానికి మంచి మనసుతో సహాయం చేస్తున్న వారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. ఎస్ఐపాలెం మాజీ సర్పంచ్ కట్టెపల్లి భవాని, అన్నంగి బలరామయ్య పాల్గొన్నారు.

వైభవంగా నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి-వింజమూరు : మండల పరిధిలోని నల్లగొండ గ్రామంలో వెలసి ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామి వారు హనుమంతుని సేవలో శ్రీరాముడు అవతారంగా భక్తులకు దర్శనం ఇచ్చారు. తెల్లవారుజామునే మంగళ వాయిద్యాలతో ప్రత్యేక పూజ అలంకరణలతో ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అంగరంగ వైభవంగా బాణాసంచాల కాల్చుకుంటూ పడమట వీధి భక్తులందరూ ఉదయం ఆలయంలో తీసుకెళ్లారు. పూజా కార్యక్రమాలు అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాదాలు వినియోగించారు. ఉభయకర్తలుగా పడమటి వీధి భక్తులు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులందరికీ భారీ అన్నదాన కార్యక్రమం జరిగింది. రాత్రి స్వామి వారు హనుమంత సేవలో శ్రీరాముడు అవతారంలో గ్రామోత్సవానికి బయలుదేరినారు. భక్తులందరూ స్వామివారికి కాయ కర్పూర హారతులు ఇచ్చి దర్శించుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా సినీ గాయకులచే పాటకచేరి ఈవెంట్స్ ప్రోగ్రాం నిర్వహించారు. సాయంత్రం వరకు జరిగిన కార్యక్రమంలో భక్తులు వేల సంఖ్యలో పాల్గొన్నారు బ్రహ్మోత్సవాల్లో భాగంగా భక్తులందరికీ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ మాజీ ఛైర్మన్ ఎవి కొండారెడ్డి ఆలయ ఈవో కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు అందరూ కలిసి ఏర్పాట్లు నిర్వహించారు.

వేసవి శిక్షణ శిబిరం

ప్రజాశక్తి -ఉలవపాడు : స్థానిక శాఖ గ్రంథాలయం ఉలవపాడులో వేసవి శిక్షణ తరగతుల్లో భాగంగా ఆదివారం విద్యార్థులకు ముందుగా నీతి కథలు చదివించడం జరిగిందని గ్రంథ పాలకుడు డి.కోటేశ్వరరావు తెలిపారు. అనంతరం పిల్లలకు చక్కటి చేతి రాతపై పోటీలు నిర్వహించారు. వేసవి శిక్షణ తరగతులు మొదలైనప్పటి నుండి ప్రతిరోజూ పిల్లలకు చదువుతోపాటు వారి మానసిక ఆనందం కోసం వివిధరకాల పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన వందమంది విజేతలకు బహుమతులు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి బహుమతులతో పాటు స్నాక్స్, శీతల పానీయాలు ఒక్కరి దాతో అందించారు. బుడితి సందీప్ పాటిల్ లెక్చరర్, బుడితి ప్రమీలకు కోటేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. 30మంది విద్యార్థులు పాల్గొన్నారు ఉమ.భాస్కరరాజా అందజేశారు.

12న కళ్యాణోత్సవం

ప్రజాశక్తి-కావలి : బుడమగుంట క్రాస్ రోడ్డులో నిర్మితమవుతున్న శ్రీ కామాక్షి తాయి గంగాభవాని సమేత మల్లికార్జున స్వామి దేవస్థానం ఆవరణలో కామాక్షితాయి సమేత శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం మే 12 సోమవారం నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త ద్రోణాదుల వెంకట క్రిష్ణారెడ్డి, లక్ష్మి సంపూర్ణమ్మలు తెలిపారు. దాతా వెంకట రామిరెడ్డి, లక్ష్మి నారాయణమ్మల సౌజన్యంతో ఉదయం నుంచి భక్తి కార్యక్రమాలు సాయంత్రం చక్రాల రామచంద్ర శర్మ సిద్ధాంతి చే శివపార్వతుల కళ్యాణం, అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గాలిపోలం ఆశ్రమం శ్రీహరి చినవెంకయ్య స్వామి ఆశీస్సులతో రెండోసారి నిర్వహిస్తున్న కళ్యాణ మహోత్సవ వేడుకలకు ఎంఎల్‌ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని లక్ష్మి సంపూర్ణమ్మ కోరారు. పెళ్ళికాని వారికి సంతాన లేని వారికి తలంబ్రాలు బియ్యం ఇచ్చి ఆశీర్వాదం ఇవ్వనున్నట్లు తెలిపారు.

పెంచలస్వామికి గొడుగుల ముడుపులు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో వెలసి ఉన్న శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి ఉత్సవాలకు అనేక ప్రాంతాల నుండి భక్తులు వేలాది తరలి వెళ్తున్నారు. తమ కోర్కెలు తీర్చుకునేందుకు, నెరవేరినందుకు భక్తులు ముడుపులుగా గొడుగులను స్వామివారికి సమర్పించడం సాంప్రదాయంగా వస్తున్న ఆచారం. ఈ క్రమంలో ఆదివారం రాత్రి స్వామి వారి గరుడసేవను పురస్కరించుకుని పలువురు భక్తులు బుచ్చిరెడ్డిపాలెం మండలం నుంచి స్వామివారికి గొడుగులను మేళతాళాలతో ఊరేగింపుగా తీసుకెళ్లారు.

స్పోకెన్ ఇంగ్లీష్‌పై శిక్షణ



ప్రజాశక్తి-అనంతసాగరం : స్థానిక గ్రంథాలయంలో ఏప్రిల్ 28వ తేదీ నుండి నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన తరగతులలో 14వ రోజైన ఆదివారం నాడు హాజరైన విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్, గణిత ప్రక్రియలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రంథ భాండాగారి నారాయణరావు విద్యార్థులకు మాతృభాష తెలుగు అనుసంధానించి జీవిత లక్ష్యం సాధించాలంటే ఆంగ్ల భాషలో ప్రావీణ్యం కలిగి ఉండాలని సూచించారు. అనంతరం గణిత ఉపాధ్యాయులు కేత సుబ్బారెడ్డి చతుర్విధ ప్రక్రియలపై పిల్లలకు అవగాహన కల్పించారు. పిదప విద్యార్థులకు క్రికెట్, నృత్య ప్రదర్శన నిర్వహించారు.

విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

భూమిపూజలో పాల్గొన్న ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

మండలంలోని పంచేడు, మినగల్లు, సాల్మనుపురం గ్రామాలకు లోవోల్టేజ్ సమస్యలకు విద్యుత్ సబ్ స్టేషన్ ద్వారా శాశ్వత పరిష్కారమని ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం మండలం పంచేడు గ్రామ పంచాయతీలో మినగల్లుకు పోవు దారిలో రూ.2 కోట్ల 80లక్షల వ్యయంతో నిర్మిస్తున్న 33/11 కె.వి సబ్ స్టేషన్ భూమి పూజ కార్యక్రమంలో ఆదివారం ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాతభూమి రక్షణ కోసం వీరమరణం పొందిన మురళి నాయక్ మృతికి సంతాపం తెలియజేసి 2 నిమిషాల పాటు ఆమె మౌనం పాటించారు. అనంతరం మాట్లాడుతూ బుచ్చిరెడ్డిపాలెం మండల రైతాంగ ప్రయోజనాల కోసం అడిగిన వెంటనే విద్యుత్ సబ్ స్టేషన్‌ను మంజూరు చేసిన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కి ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఈ సబ్ స్టేషన్ నిర్మాణం ద్వారా పలు గ్రామాలకు హెచ్చుతగ్గుల ఓల్టేజీతో ట్రాన్స్‌ఫార్మర్లు, మోటార్లు కాలిపోయే సమస్యలు ఉండవన్నారు. పంచేడు ప్రాంతంలో ఇకపై నిరంతరం త్రీఫేస్ విద్యుత్ సరఫరా తోమెరుగైన సేవలు అందించడం జరుగుతుందన్నారు. మండలంలో ఇప్పటికే 5 సబ్ స్టేషన్ లు ఉండగా మరో సబ్ స్టేషన్ ను నిర్మాణం ద్వారా కొందరికి ఉపాధి లభిస్తున్నందుకు ఆనందంగా ఉందన్నారు. విద్యుత్ సబ్ స్టేషన్‌కు తమ పొలాన్ని విరాళంగా ఇచ్చినందుకు అమర్నాథ్ రెడ్డికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. విద్యుత్ అధికారులు గ్రామీణ ప్రాంత ప్రజలకు సోలార్‌పై అవగాహన ఉండే విధంగా ప్రభుత్వం అందజేసే సబ్సిడీ గురించి తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో ఎపి జెన్కో డిఇ రమేష్ చౌదరి, మినగల్లు గ్రామ సర్పంచ్ బొర్రు పూజిత, నగర పంచాయతీ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజా, టిడిపి నాయకులు బత్తల హరికృష్ణ, టంగుటూరు మల్లారెడ్డి, ఏటూరు శివరామ కృష్ణారెడ్డి, దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అహ్మద్‌బాషాకు జాతీయస్థాయి పదవి

ప్రజాశక్తి - ఉదయగిరి



పట్టణంలోని ఆస్తాన ఖాదరీయా సంస్థాన అధ్యక్షుడు షేక్ అహమద్ బాషాకు జాతీయ స్థాయిలో ఎఐఎస్-ఎస్‌సి స్వచ్ఛంద సంస్థలో ప్రధాన కార్యదర్శి పదవి కల్పించడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన శిష్యులు, కుటుంబ సభ్యులు, అభిమానులు సంబరాలు చేసుకొని హర్షం వ్యక్తం చేసి మాట్లాడుతూ రాజస్థాన్ రాష్ట్రంలోని అజ్మీరులో శనివారం జరిగిన సదస్సులో అహమద్ బాషా, సంస్థ ఛైర్మన్ సయ్యద్ నసిరుద్దీన్ చిష్టి జారి చేసిన ధ్రువీకరణ పత్రాన్ని అందుకోవడం సంతోషదాయకమన్నారు. అజ్మీరులోని హజరత్ ఖాజా గరీబ్ నవాజ్ దర్గా సంస్థాన అధిపతి సయ్యద్ జైనులాబ్దిన్ అలీఖాన్ సాహెబ్ ఆ ధృవీకరణ పత్రాన్ని అందించి సత్కరించడం మరింత సంతోషంగా ఉందన్నారు. ఆల్ ఇండియా సూఫీ సజ్జదా నషీన్ కౌన్సిల్ ఎఐయస్‌యస్‌సి ఇస్లాం మతానికి చెందిన ఒక జాతీయ స్వచ్ఛంద సంస్థగా అజ్మీరు కేంద్రంగా పనిచేస్తోందని నిర్వాహకులు తెలిపారన్నారు. సామాజిక సాంస్కృతిక అంశాలపై స్పందిస్తూ, ప్రవక్త అనుసరించిన మానవత్వం ప్రదర్శిస్తూ సేవలందిస్తోందని వారు తెలిపారు. ముస్లిం సమాజ అభివద్ధి, వ్యాప్తి కొరకు పాటుపడుతూ లౌకిక వాదాన్ని బలపరుస్తూ, దేశ సమైక్యత , సమగ్రతలను పెంపొందించే లక్ష్యంతో తమ సంస్థ పనిచేస్తోందని జాతీయ ప్రధాన కార్యదర్శి షేక్ అహమద్ బాషా తెలిపారు. దేశంలోని సూఫీ ఇస్లాం అనుసరించే వారందరినీ ఒకే వేదిక మీదకు తెచ్చి, వారిని బలోపేతం చేయడమే తమ ఆశయమన్నారు. అనంతరం అహమద్ భాషాకు జాతీయ స్థాయిలో పదవి వరించడంపై ఆయన శిష్యులు, అభిమానులు హర్షం వ్యక్త చేశారు.

సిఎం సహాయనిధి చెక్కు అందజేస్తున్న దృశ్యం

సిఎం సహాయనిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణంలోని 26వ వార్డుకి చెందిన షేక్ షకీలా నోటి క్యాన్సర్ బారినపడి చికిత్స కొరకు ముందస్తు సహాయం కావాల్సిందిగా కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డిని అభ్యర్థించారు. కావలి ఎంఎల్ఎ సిఫార్సు మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ.8 లక్షల ఆర్థిక సహాయం (ఎల్ వోసి) చెక్ వచ్చారు. టిడిపి నాయకులు గుత్తికొండ కిషోర్ బాబు, గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి, గంగినేని వెంకటేశ్వర్లు ఎల్ఒసి చెక్కును కావలి టిడిపి కార్యాలయంలో ఆదివారం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. చికిత్స కోసం సహాయం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎంఎల్ఎ క్రిష్ణారెడ్డికి వారు ధన్యవాదాలు తెలిపారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి నెల్లూరులోని తమ క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మండలంలో పడమటి నాయుడుపల్లి గ్రామానికి చెందిన బిల్లుపాటి పెంచలయ్యకు రూ.1,22788, ఇర్లపాడు చంద్ర ఈశ్వరమ్మ రూ.41,136, పొంగూరు మోదేపల్లి నరసమ్మకు రూ.60వేలు, రామానాయుడుపల్లి కొప్పోలు కళావతి రూ.64,415 చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. కష్టకాలంలో ఆదుకున్న మంత్రి వారు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు తాళ్లూరు గిరినాయుడు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుట్టం బ్రహ్మానంద రెడ్డి పాల్గొన్నారు.

బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

ప్రజాశక్తి-కావలి

అవగాహన కల్పిస్తున్న మాలకొండారెడ్డి

సమాజంలో బాల కార్మికులు పెరుగుతున్నారని, దాని కోసం పౌర సంస్థలు నిరంతరం కృషి చేసి బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించి బాలల భవిష్యత్తు బంగారు భవిష్యత్తు అని లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి పేర్కొన్నారు. బడి బయట పిల్లలను పాఠశాలలో చేర్పించాలని కోరారు. తల్లిదండ్రుల అవగాహన లోపం వల్ల వీధిలో తిరుగుతున్న బాల బాలికలను పాఠశాలలో చేర్పించి విద్యాహక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరారు. బాల కార్మికవ్యవస్థను నిర్మూలించడానికి లెక్క లేనన్ని చట్టాలు అమల్లో ఉన్నప్పటికీ, బాల కార్మిక వ్యవస్థ పెరుగుతూనే ఉందన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు పౌర సంస్థలు కలిసికట్టుగా కృషి చేసి బాలల హక్కులను పరిరక్షించి, బాలబాలికలను పాఠశాలకు పంపాలని కోరారు. సమాజంలో బాల బాలికలను హోటల్లో గానీ ఫ్యాక్టరీలో గానీ షాపుల్లో గానీ పనిచేయించుకోవడం నేరమన్నారు. విద్యా హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన పెంపొందించి, బాల బాలికలను ఉన్నత విద్యను అభ్యసించడానికి ప్రోత్సహించాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు. దాని కోసం మేధావులు ఉద్యోగులు తల్లిదండ్రులు నిరంతరం కృషి చేయాలన్నారు.

వ్యాధుల నివారణపై అప్రమత్తత

ప్రజాశక్తి-కావలి

రక్తదానం చేస్తున్న సభ్యులు

రక్తపోటు, మధుమేహం సంభంధిత వ్యాధులపై అప్రమత్తత అవసరమని కావలి రెడ్‌క్రాస్ ఉపాధ్యక్షుడు డాక్టర్ బెజవాడ రవికుమార్ పేర్కొన్నారు. ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవాలలో భాగంగా మినీ స్టేడియంలో, కావలి రెడ్‌క్రాస్ కోశాధికారి ఆరికట్ల మధుసూదన రావు ఆధ్వర్యంలో ఆరోగ్య అవగాహన శిబిరం, ఉచిత రక్తగ్రూపు నిర్ధారణ, హీమోగ్లోబిన్ శాతం, రక్తపోటు, షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో 200 మంది వృద్ధులు, మార్నింగ్ వాకర్లకు వైద్యపరీక్షలు చేశారు. సమాంతరంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో 12మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఇటీవల కావలి రెడ్ జీవిత పోషక సభ్యత్వం స్వీకరించిన డాక్టర్ ఆరికట్ల ఉమాచంద్, వేలూరు జయచంద్ర నాయుడు, డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, చిన్ని జాన్, జనిగర్ల మనోహర్, తుర్లపాటి వెంకట శేషాచలపతి రావులను సత్కరించారు. కార్యక్రమంలో కావలి రెడ్‌క్రాస్ ఛైర్మన్ డి.రవిప్రకాష్, వైస్ ఛైర్మన్ కె.హరినారపరెడ్డి, పాలకమండలి సభ్యులు డాక్టర్ పాయూరు శ్రీధర్, అంకినపల్లి రమేష్ రెడ్డి, మద్దుల నరసింహా రావు, ఓరుగంటి వెంకటేశ్వర్లు, ఎస్‌కె అబ్దుల్ నయీమ్, రోటరీ క్లబ్ బాధ్యులు డాక్టర్ కె.మాధవరెడ్డి, నల్లూరు రవికుమార్, ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ కె.సుబ్బారావు, జన విజ్ఞాన వేదిక ఉపాధ్యక్షులు కందికట్టు నారాయణ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ సురే మదన్మోహన్ రెడ్డి, బాపూజీ నగర్ కాలనీ కమిటీ బాధ్యులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు బొట్లగుంట హరిబాబు, ఇస్కా మదన్మోహన్ రెడ్డి, తటవర్తి వాసు, వింతా ప్రభాకర్ రెడ్డి, ఆశా రామమోహన్, జయరామయ్య, ఎం.జమున తదితరులు పాల్గొన్నారు.

అబ్దుల్ అజీజ్‌కు శుభాకాంక్షలు

ప్రజావక్తి-ఎఎస్‌పేట

రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ హాజీ షేక్.అబ్దుల్ అజీజ్ పుట్టినరోజు సందర్భంగా నెల్లూరులోని ఆయన నివాసానికి చేరుకొని పలువురు శాలువాలు పూలమాలతో సత్కరించి బొకేలు అందజేసి, స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్ఫ్‌బోర్డు సిఇఒ షేక్.మొహమ్మద్ అలీ, వక్ఫ్‌బోర్డ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎఎస్‌పేట దర్గా ఇఒ షేక్.మొహమ్మద్ హుస్సేన్ ఇతర రాష్ట్ర వక్ఫ్‌బోర్డు అధికారులు, ఎఎస్ పేట దర్గా ఉద్యోగుల సంఘ ప్రధాన కార్యదర్శి అకౌంటెంట్ షేక్.ఖాజా హుస్సేన్, అధ్యక్షుడు సిహెచ్ చిన్నయ్య, తహసీన్ రజ, పఠాన్ ఇంతియాజ్, సయ్యద్ సాజిద్, ఇతర సిబ్బంది ఛైర్మన్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

భోజన ప్యాకెట్లు వితరణ

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం సీనియర్ పాత్రికేయులు కందికట్టు నారాయణ ఆదివారం వారి తల్లి కందికట్టు హైమావతమ్మ 50వ వర్ధంతి సందర్భంగా సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు భోజనం పంపిణీ చేయించారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు జి.సురేంద్ర మాట్లాడుతూ సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు భోజనం ఏర్పాటు వితరణ చేయించిన నేటి దాత ప్రముఖ పాత్రికేయులు కందికట్టు నారాయణకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. అలాగే కందికట్టు హైమావతమ్మ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుడిని మన స్ఫూర్తిగా ప్రార్థిస్తున్నామన్నారు.

పలుచోట్ల వీర జవాన్‌కు నివాళులు



కావలిలో..

ప్రజాశక్తి-కావలి

వీర జవాన్ మురళీనాయక్ మరణాన్ని సంతాపంగా ఆదివారం కావలిలోని జనసేన కార్యాలయంలో ఇన్‌ఛార్జ్ అళహరి సుధాకర్ ఆధ్వర్యంలో జనసేన నాయకులు, వీరమహిళలు పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అళహరి సుధాకర్, టౌన్ అధ్యక్షుడు పొబ్బా సాయివిఠల్, పవన్ కళ్యాణ్ ఫాన్స్ అధ్యక్షుడు ఆలా శ్రీనాథ్, రాష్ట్ర మత్స్యకార కార్యదర్శి శ్రీను మాట్లాడుతూ వీరమరణం చెందిన మురళీ నాయక్‌కు వీర మరణం దురదృష్టకరమన్నారు. చిన్నవయసులోనే పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో దేశభక్తితో భారత సైన్యంలో చేరి, ఈ రోజు దేశంకోసం ప్రాణాలు అర్పించాడన్నారు. పవన్ కళ్యాణ్ తన సొంత డబ్బులు రూ.25 లక్షలు ప్రకటించారన్నారు. అదేవిధంగా ఎపి ప్రభుత్వం తరపున 5 ఎకరాల భూమి, రూ.50 లక్షలు, ఇంటి స్థలం ఇస్తున్నట్లు ప్రకటించారని తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం అందించాలని కోరారు. జనసేన నాయకులు, వీర మహిళలు మరియు జనసైనికులు తప్పక పాల్గొని జనసేన పార్టీ తరపున మురళీ నాయక్ చిత్రపటానికి పూలమాల వేసిపూలతోనివాళులుఅర్పించారు. కార్యక్రమంలో నాయకులు మస్తాన్, సాదు శ్రీధర్, వినయ్ కుమార్, అగస్టీన్, వెంకటాద్రి, డాక్టర్ తేజ, శివయ్య, రాధాకృష్ణ, వీర మహిళలు కొప్పుల లక్ష్మి, కవిత, కె.లక్ష్మి, ప్రసన్న, మాధవి, భవాని తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం దేశ రక్షణ కోసం ప్రాణ త్యాగం చేసిన మురళి నాయక్ వాకర్స్ అసోసియేషన్ క్రీడా మైదానంలో ఘనంగా నివాళులర్పించారు. బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ క్రీడామైదానం నందు రైల్వే విశ్రాంతి ఉద్యోగి అరుణ్ కుమార్ ప్రత్యేక ట్రీట్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బర్నాడ్, వాకర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు కుందుర్తి శ్రీనివాసులు, గౌరవ అధ్యక్షులు నూకసాని శ్రీనివాసులు, మాజీ అధ్యక్షులు స్పర్జన్ రాజ్ మాట్లాడుతూ మనదేశ రక్షణ కోసం జవాన్ మురళి నాయక్ చేసిన త్యాగం అమూల్యమైందన్నారు. వేసవి సెలవులు సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పిల్లలకు కరాటే క్లాసులను అంతర్జాతీయ స్థాయి కరాటే మాస్టర్ రవి గన్ ప్రత్యేక క్లాసులను నిర్వహించారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు శ్రీనివాసులు, సత్యనారాయణ, శ్యాంసుందర్, పి జీవన్ కుమార్, శేఖర్, రవి గన్, సీనియర్ జర్నలిస్ట్ ప్రభాకర్ రెడ్డి, తోటపల్లి ఎజ్రా, సుబ్బరాయుడు, ప్రైవేటు పాఠశాల కరస్పాండెంట్లు హరిబాబు, మనోహర్ నాయుడు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు రైల్వే విశ్రాంతి ఉద్యోగులు, ఆర్మీ రిటైర్డ్ ఉద్యోగస్తులు, పిల్లలు, మహిళలు తదితరులు ఉన్నారు.

జాబ్‌మేళాను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరగనున్న జాబ్ మేళాను యువత సద్వినియోగ పరచుకోవాలని ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పిలుపు నిచ్చారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం సమీపంలోని బైపాస్ రోడ్డు ప్రాంతంలో సిద్ధార్థ జూనియర్ కాలేజీలో 13వ తేదీ మంగళవారం జరగనున్న ఈ జాబ్‌మేళాలో 21 ప్రముఖ కంపెనీలు పాల్గొంటాయని ఓ ప్రకటనలో ఆమె తెలియజేశారు. ఈ కంపెనీలలో 1400 ఉద్యోగాలు భర్తీ చేయడం జరుగుతుందన్నారు. స్థానిక నియోజకవర్గంలోని పదవ తరగతి నుండి, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, ఐటిఐ, బీటెక్ ఫార్మసీ చదివిన నిరుద్యోగ యువతీ, యువకులు జాబ్‌మేళాలో పాల్గొని ఉద్యోగాలను పొందాలన్నారు.

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-సంగం : మండలంలోని మర్రిపాడు గ్రామంలోని శ్రీ గంగమ్మ తల్లి ఆలయంలో గ్రామస్తులు కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించి శిఖర ప్రతిష్ట, విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆ పవిత్ర జలాన్ని వేద పండితులు భక్తులపై చల్లారు. అనంతరం మహా కుంభాభిషేకం నిర్వహించారు. తదుపరి హోమాలు చేసి పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

బిజ్జంపల్లిలో కిచెన్ గార్డెన్ ప్రారంభం

ప్రజాశక్తి-ఉదయగిరి

మండలంలోని జిల్లా ఉన్నత పాఠశాల బిజ్జంపల్లిలో కిచెన్ గార్డెన్ నిధులతో ఏర్పాటు చేసిన మరో కిచెన్ గార్డెన్‌ను శనివారం మండల విద్యాశాఖ అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృష్ణారెడ్డిపల్లి పూర్వ విద్యార్థి కల్లూరి ఇంద్రసేనా రెడ్డి విద్యార్థులకు భోజనశాల ఏర్పాటు చేస్తామని అదే గ్రామానికి చెందిన పాఠశాల పూర్వ సైన్స్ ఉపాధ్యాయులు ఇ.వి నారాయణ పాఠశాలలో సైన్స్ ల్యాబ్ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచారన్నారు. ఇలాంటి వారిని అభిందనీయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇలాంటివారిని ఆదర్శంగా తీసుకొని పాఠశాల అభివృద్ధికి సహరించాలని వారు కోరారు.

రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తమ స్నేహితుని జ్ఞాపకార్థం అతని మిత్రులు ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన 3వ వార్డు కౌన్సిలర్ షేక్ గౌస్ బాష కుమారుడు షేక్ తౌహిద్ జయంతి సందర్భంగా అతని మిత్రులు ఆత్మకూరు పట్టణంలోని డాక్టర్ కొండారెడ్డి వైద్యశాల ప్రాంగణంలో స్వచ్ఛంధ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఛైర్మన్ మహమ్మద్ సాధిక్ హుస్సేన్, వైస్ ఛైర్మన్ వెంకటసుబ్బానాయుడు, వైద్యులు డాక్టర్ శివకృష్ణ తదితరులు పాల్గొని తౌహిద్ స్నేహితులను అభినందించారు. రక్తదాన శిబిరంలో సుమారు 50 మంది రక్తదానం చేశారు.

ఘనంగా జాతర మహోత్సవాలు

ప్రజాశక్తి-సంగం

మండలంలోని కొరిమెర్ల గ్రామంలో శ్రీ నాగవరపమ్మ, శ్రీ పోలేరమ్మ మహా కుంభాభిషేకం, జాతర మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. జాతర మహోత్సవాలలో భాగంగా వేద పండితులు చండీసప్తశతి హోమం నిర్వహించారు. ఆలయ కార్యనిర్వాహకులు వడ్లమానీ చిన్న కొండస్వామి నాయుడు, గద్దె మాల్యాద్రి యాదవ్ దంపతులు ఈ హోమంలో పాల్గొని మంత్రాలు జపిస్తూ హోమం చేశారు. అనంతరం పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి..

ప్రజాశక్తి బిట్రగుంట

మాట్లాడుతున్న నాయకులు

వైసిపి నాయకులు వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడడం సరికాదని బోగోలు మండల అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు పేర్కొన్నారు. వైసిపి నాయకుడు చేసిన విమర్శలపై ఆదివారం బోగోలు బజార్ సెంటర్లో ఉన్న వినాయకుడి గుడి వద్ద టీడీపీ మండల అధ్యక్షుడు మాలే పాటి నాగేశ్వరరావు ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ నీరు, చెట్టు డబ్బులతో నా వ్యాపారం గానీ,బ్రాందీ షాపులు గానీ ఇల్లు కట్టలేదని, వైసిపి అధ్యక్షుడు చేసిన విమర్శలకు ఈరోజు వినాయకుడి గుడి ఎదుట ప్రమాణం చేశానని, ఎదుటివారిని విమర్శించే ముందు ఆత్మ పరిశీలన చేసుకోవాలని, వ్యక్తిగత దూషణ చేయడం సరికాదన్నారు. గతంలో బోగోలు మండలంలో కర్రెద్దుల రమేష్, తూపిరి పెంచలయ్య మండల అధ్యక్షులుగా పనిచేశారు. కానీ వారు ఏనాడు వ్యక్తిగత దూషణ చేయలేదని అన్నారు. ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడతాడని వ్యక్తిగత దూషణలకు మా నాయకులు దూరంగా ఉంటారని, మండల అభివృద్ధికి సహకరించాలని, వైసిపి నాయకులు వ్యక్తిగత దూషణలు చేయడం సరికాదని హితవు పలికారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎల్ సుధీర్ బాబు, చిలకపాటి వెంకటేశ్వర్లు, కాంట్రా రఘురాం నాయుడు, ఎన్న బత్తిన వెంకటేశ్వర్లు, సుధాకర్ యాదవ్, రాయి విజయ్ యాదవ్, రామ్మోహన్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, ఎల్ ,కిషోర్, ధన్యాసి శ్రీధర్, రఫీ, పైడి హర్ష, రంగయ్య, జయరాం, పుచ్చకాయల రమేష్, మోహన్, బిట్రగుంట ఎస్సై బొజ్జ నాయక్, హెడ్ కానిస్టేబుల్ జయ ప్రకాష్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'సంయుక్త' ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి-కావలి

సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో చిరంజీవి అరగల జోశ్విక్ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం బాబు తల్లిదండ్రులు అరగల ఉదయ్ భాస్కర్ - చంద్రకళ దంపతులు షేక్ కౌసర్ అనే నిరుపేద మహిళకు స్వయం ఉపాధి నిమిత్తం కుట్టు మిషను బహూకరించారు. రెండవ కార్యక్రమంగా సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో ఫిబ్రవరి 10వ తేదీ నుంచి మే 10వ తేదీ వరకు ఆ సంస్థ సభ్యులందరి సహకారంతో ఉచితంగా కుట్టు శిక్షణ నేర్చుకున్న మహిళలకు సర్టిఫికెట్స్ అందజేశారు. మూడవ కార్యక్రమంగా సంయుక్త సేవా సంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలకు నిత్యావసర వస్తువులు, బియ్యం, పిల్లల పేర్లపై పోస్టాఫీసులో ప్రతి నెలా రూ.1000 జమ చేస్తున్న పాస్ పుస్తకాలను అందజేశారు. కార్యక్రమాల్లో కుట్టు మిషను వితరణ చేసిన దాతలు అరగల ఉదయ్ భాస్కర్ - చంద్రకళ, జోశ్విక్,తోషిక్, అరగల బుజ్జమ్మ, సంస్థ సభ్యులు ఎం అజిత్ బాబు, ఎం వి ఎన్ ప్రసాద రావు, షేక్ ఖాధర్ బాషా, నేలటూరి శివప్రసాద్ రెడ్డి, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, కుట్టు శిక్షణా ట్రైనర్ షేక్ ఆయేషా, జ్యోతి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు మాట్లాడుతూ సంయుక్త సేవాసంస్థ ద్వారా ఒక నిరుపేద మహిళకు స్వయం ఉపాధి నిమిత్తం కుట్టు మిషను బహుకరణ చేసిన దాతలు అరగల ఉదయ్ భాస్కర్ - చంద్రకళను అభినందించారు. వారి కుమారుడు జోశ్విక్ ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని, ఆ భగవంతుడు జోశ్విక్‌కి మంచి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఉన్నామని తెలిపారు. సంయుక్త సేవాసంస్థ సభ్యులందరీ సహకారంతో మూడు నెలల పాటు సంస్థ కార్యాలయంలో కుట్టు శిక్షణ నేర్చుకోని నేడు సర్టిఫికెట్స్ తీసుకొని వెళ్తున్న మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. అందరూ మంచిగా దుస్తులు కుట్టి డబ్బులు సంపాదించుకొని కుటుంబాలకు అండగా నిలవాలని కోరారు. అలాగే సంయుక్త సేవా సంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలకు ప్రతినెలా నిత్యావసర వస్తువుల అందజేస్తున్న దాతలు డాక్టర్ బి రాజేంద్ర ప్రసాద్ - రాధ దంపతులకు, డాక్టర్ బి సతీష్ - డాక్టర్ పి.ఉషారాణి దంపతులకు, డాక్టర్ కె ఆనంద్ కుమార్ - డాక్టర్ టి మాధవీలత దంపతులకు, డాక్టర్ పార్థసారథి రాజు - డాక్టర్ ఉషారాణి దంపతులకు, డాక్టర్ జాహ్నవికి, డాక్టర్ పి.పద్మజకు, మామిడి.నితిన్ కుమార్ - నిఖిల దంపతులకు, పచ్చి పులుసు వేదవ్యాస్‌కి, జ్యోతి శ్రీనివాసులుకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు.